క్లుప్తంగా

గీతాంజలికి నివాళి



చింతలపూడిలో గీతాంజలికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న కంభం విజయరాజు

చింతలపూడి: టీడీపీ, జనసేనకు చెందిన సోషల్ మీడియా కావాలనే బీసీ మహిళ గీతాంజలిని మానసికంగా వేధింపులకు గురిచేసి ప్రాణాన్ని బలిగొన్నారని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు. గీతాంజలి మృతికి చింతలపూడిలో కంభం విజయరాజు, పట్టణ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. గీతాంజలి మృతికి కారకులైన వారిపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం సభ్యులు, నాయకులు, సీపీఐ నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

పరింపూడిలో శంకుస్థాపనలు



సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: పరింపూడి పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయమని సర్పంచ్ ముప్పిడి విజయకుమారి అన్నారు. గ్రామంలోని ఆరు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి వార్డు సభ్యులతో కలిసి గురువారం శంకుస్థాపన పూజలు నిర్వహించారు. కుళాయిలేని ప్రతి ఇంటికి ఎమ్మెల్యే బాలరాజు సహకారంతో ఉచిత పైపులు ఏర్పాటు చేస్తున్నట్టు సర్పంచ్ చెప్పారు. సంకు కొండలరావు, షేక్ అయోషు మస్తాన్ వల్లి, సూది కొండల శివాజీగణేష్, రాచూరి మదన్, మలిశెట్టి కేసు బాబు, బూసి త్రిమూర్తులు, దొడ్డపనేని దేవి, ఏ.మణిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సాగు వివరాలను ఆర్‌బీకేల్లో నమోదు చేసుకోవాలి

పోలవరం రూరల్: సాగుచేస్తున్న పంటల వివరాలను రైతులు తెలియజేయాలని మండల వ్యవసాయ శాఖాధికారి కె.రాంబాబు తెలిపారు. పోలవరం మండలంలోని రబీ 2023 సంవత్సరానికి సంబంధించి 2894 ఎకరాల్లో వరి పంట వేసిన 1395 మంది రైతులు , 4826 ఎకరాల్లో మొక్కజొన్న, ఇతర పంటలు వేసిన 2232 రైతులు ఆర్‌బీకేల్లో రెండు రోజుల్లో సర్వే నెంబర్‌తో సహా పంటల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దత్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బృందం పర్యటన

టి.నరసాపురం: జలజీవన్ మిషన్ కేంద్ర బృందం సభ్యులు తిరుమలదేవిపేట గ్రామపంచాయతీని గురువారం సందర్శించారు. పంచాయతీ పరిధిలోని డంపింగ్‌యార్డును, డ్రెయినేజీ వ్యవస్థను, వాటర్ ట్యాంక్‌ను పరిశీలించడంతో పాటు ప్రజలకు సరఫరా అవుతున్న నీటి నాణ్యతను పరీక్షించారు. గ్రామ ప్రజలతో సమావేశమై నీటి సరఫరా, నాణ్యత, పారిశుద్ధ్యంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు బాల ముని, ప్రకాష్, చంద్రసమర్, డీఈఈ సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ, జిల్లా కోఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్, స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ ప్రేమ్‌జిత్, గ్రామ కార్యదర్శి శర్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం..



రైతులకు సూచనలు చేస్తున్న హబీబ్‌బాషా

చింతలపూడి: రైతులకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాలుగా అండగా ఉంటోందని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌బాషా అన్నారు. గురువారం రేచర్ల గ్రామంలో మొక్కజొన్న పంటను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక వ్యవసాయ సబ్‌డివిజన్ కార్యాలయంలో మండల వ్యవసాయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చిందని, రెండు, మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని, ఆర్‌బీకే ఇన్‌చార్జులు గ్రామాల్లో ప్రచారం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏడీఏ బి నాగకుమార్, ఏఓ మీనాకుమారి పాల్గొన్నారు.

ఢిల్లీలో రైతుల ధర్నాకు మద్దతు

ద్వారకాతిరుమల: మోడీని గద్దె దించండి రైతులను కాపాడండి అంటూ ఢిల్లీలో రైతులు చేస్తున్న ధర్నాకు మద్దతుగా ఎం.నాగులపల్లి గ్రామంలో రైతు కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

కుక్కునూరు: కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని కోరుతూ గురువారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు.

కొయ్యలగూడెం: వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలంటే బీజేపీని ఓడించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు పి.శ్రీనివాస్ అన్నారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

సంక్షేమ ప్రదాత.. సీఎం వైఎస్ జగన్



జీలుగుమిల్లిలో చేయూత చెక్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



కుక్కునూరులో చేయూత చెక్కుల పంపిణీలో మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి) అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ లబ్ధిని అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి సొసైటీ ఆవరణలో గురువారం నాలుగో విడత వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగనన్న అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ముఖ్యంగా ఇల్లాలు ఇంటికి వెలుగు అనే నానుడిని నిజం చేస్తూ మహిళల పేరిట పథకాల రూపకల్పన చేసి సంక్షేమ నిధులు వారి ఖాతాలోనే జమ చేస్తున్నారని చెప్పారు. జీలుగుమిల్లి మండలంలో నాలుగో విడత చేయూత నగదుగా సుమారు 1893 మంది మహిళా సంఘాలకు సుమారు రూ.3 కోట్ల 55 లక్షల వరకూ నగదు జమ చేశామన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగనన్ననే సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మహిళలపైనే ఉందన్నారు. పోలవరం ఎమ్మెల్యేగా తెల్లం రాజ్యలక్ష్మిని, ఏలూరు ఎంపీగా కారుమూరి సునీల్‌లను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మంగతయారు, వెలుగు రామారావు, జెడ్పీటీసీ మల్లం వసంతరావు, సర్పంచ్ సిర్రి జగదాంబ, పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీ ఇన్‌చార్జి బీవీఆర్ చౌదరి, మండల జేఏసీ కన్వీనర్ వనమా రామకృష్ణ, పార్టీ నాయకులు గూడవల్లి శ్రీనివాసరావు, కక్కిరాల రాము, చక్రి, ఉప్పల రాంపండు, తగరం రాంబాబు, కుమ్మరి టోనీ, కుసుమ వెంకట్, కొప్పుల సత్యనారాయణ, గంగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో మహిళల ఆర్థికాభివృద్ధి

కుక్కునూరు: జగనన్న పాలనలో మహిళల ఆర్థికాభివృద్ధి సాధించారని వైఎస్సార్ సీపీ పోలవరం నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. గురువారం కుక్కునూరు మండలంలో నల్లకుంట, దాచారం, కుక్కునూరు, కివ్వాక, మర్రిపాడు తదితర గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయాల, రైతు భరోసా, హెల్త్ క్లినిక్ భవనాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం కుక్కునూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చరిత్రలో మీ కుటుంబానికి మంచి జరిగితేనే నాకు ఓటేయండి అని అడిగిన ఏకైక నాయకుడు జగనన్న అన్నారు. పోలవరం నిర్వాసితుల దీనస్థితికి చంద్రబాబే కారణమన్నారు. నిర్వాసితులకు జగనన్న తప్పకుండా న్యాయం చేస్తారన్నారు. ఇటీవల ప్రతిపక్షాల సోషల్ మీడియా వేధింపుతో మానసిక క్షోభకు గురై మృతి చెందిన గీతాంజలికి మౌనం పాటించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చేబ్రోలు గీతావాణి, వైస్ ఎంపీపీ తాండ్ర రాజేష్, గాడిద రామచంద్రం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాదిరాజు వెంకన్నబాబు, గంగుల రమణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సలీంపాషా, సర్పంచ్ రావు మీనా వినోద్, ఎంపీటీసీలు సోడే సాధు, కుండా సూర్యనారాయణ, మడివి రాజులు, నాయకులు రావు వినోద్, బట్టు వీరబాబు, రావి కృష్ణార్జున్‌రావు, రాయి సత్యనారాయణ, రాయి రవి, నకిరికంటి నరసింహారావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే మళ్లీ అధికారానికి నాంది



తిరుపతిపాడులో హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

టి.నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే తిరిగి రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడానికి దోహదపడతాయని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని మల్లుకుంట, తిరుపతిపాడు, మధ్యాహ్నపువారిగూడెం గ్రామాల్లో గురువారం సాయంత్రం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో ఏర్పడుతుందని అన్నారు. తిరుపతిపాడులో జగనన్న కాలనీలో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను, హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. అలాగే మల్లుకుంటలో రైతు భరోసా కేంద్రాన్ని, జగనన్న కాలనీలోని వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. అలాగే మల్లుకుంట, మధ్యాహ్నపువారిగూడెంలలో కాలనీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షులు శ్రీనురాజు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, రాష్ట్ర పామాయిల్ రైతు ఓఈఆర్ కమిటీ సభ్యులు తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం ఛైర్మన్‌లు పిన్నమనేని చక్రవర్తి, దేవరపల్లి ముత్తయ్య, రాంబాబు, గాది రాజేంద్రప్రసాద్ రెడ్డి, బండి సుబ్బారావు, మొరవనేని అనిల్, దోరపల్లి నరసింహారావు, గురజాల వీరవెంకట్రావు, సింగంశెట్టి రాంబాబు, నిరీక్షణరావు, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన సీనియర్ సిటిజన్లు



డీఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు.రవిచంద్రని బాపూజీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ సిటిజన్లు ప్రాణ, ఆస్తి రక్షణకు రూపొందించబడిన కార్యాచరణ (యాక్షన్ ప్లాన్) అమలు చేయాలని, వృద్ధులకు భరోసా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్కునూరు రామచంద్రరావు, జంగారెడ్డిగూడెం బాపూజీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కూచి త్రినాధ రావు, కంచర్ల గాంధీ, సీహెచ్ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి బూత్ కమిటీలే.. మూలస్తంభాలు

- ప్రతి కమిటీ సభ్యుడు సైనికుడిలా పనిచేయాలి
- పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



బుట్టాయగూడెంలో బూత్ కమిటీలకు ఓటర్ లిస్ట్‌లు ఇస్తున్న ఎమ్మెల్యే బాలరాజు, తదితరులు

బుట్టాయగూడెం: బూత్ కమిటీలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మూలస్తంభాలని.. ప్రతి కమిటీ సభ్యుడు కీలకంగా వ్యవహరించాలని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీల ఇన్‌చార్జి బీవీఆర్ చౌదరి అన్నారు. మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం మండల స్థాయి సమావేశం స్థానిక సొసైటీ కల్యాణ మండపంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గంలో సుమారు 284 బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని బాలరాజు అన్నారు. వైఎస్సార్‌సీపీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గం, మండల స్థాయిలో బూత్ కమిటీల సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ తిరిగి వివరించేలా కృషి చేయాలని కోరారు. ప్రతి బూత్ కమిటీ సభ్యుడు పార్టీకి సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కమిటీల ఇన్‌చార్జి వాసిరెడ్డి మధు, జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాజీ, కోఆప్షన్ సభ్యులు బాజీ, సొసైటీ అధ్యక్షుడు కలగర నాని, ఉప సర్పంచ్ రేపాకుల చంద్రం, మండలంలోని 54 బూత్ కమిటీల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో...

జీలుగుమిల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మేము సిద్ధం... మా బూత్ సిద్ధం మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అఖండ విజయం సాధించే దిశగా బూత్ కన్వీనర్‌లు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల ఇన్‌చార్జి బీవీఆర్ చౌదరి, నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిరెడ్డి మధు, పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, జెడ్పీటీసీ మల్లం వసంతరావు, సర్పంచ్ సిర్రి జగదాంబ, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ ఏలూరు జిల్లా కన్వీనర్ అనిల్‌గౌడ్, నియోజకవర్గ బూత్ కమిటీల ఇన్‌చార్జి షణ్ముఖ్, జేఏసీ కన్వీనర్ వనమా రామకృష్ణ, పార్టీ నాయకులు గూడవల్లి శ్రీనివాస్, చిట్టిబొమ్మ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు అండగా నిలుద్దాం



కార్యకర్తల పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతున్న కంభం విజయరాజు

చింతలపూడి: పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు పిలుపునిచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని భట్టువారిగూడెం , పాత చింతలపూడి గ్రామాల్లో బీసీ, ఎస్సీ నాయకులు, కార్యకర్తలతో గురువారం విడివిడిగా పరిచయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టువారిగూడెం బీసీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రతి పేదవాడి సమస్యని తెలుసుకుని పేదలు బాగుండాలని నవరత్న పథకాలు రూపొందించారని అన్నారు. సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చి వలంటీర్ల ద్వారా ప్రజల ముంగిట్లోకి పరిపాలన తీసుకు వచ్చారని కొనియాడారు. పరిచయ కార్యక్రమానికి విచ్చేసిన విజయరాజుకు ప్రజలు హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. కార్యకర్తలంతా కలిసికట్టుగా కష్టపడి పని చేస్తే వైఎస్సార్ సీపీదే విజయమన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఎస్ వరలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వర్రావు, రాష్ట్ర యూత్ విభాగం కార్యదర్శి కె దినేష్‌రెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బి చెంచమరాజు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం రామ్మోహన్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం ఇమ్మానియేలు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్.కాంతారావు, నియోజకవర్గ ఎన్నికల నిర్వహణా ప్రతినిధి కె ఏలియ, మండల వైఎస్సార్ సీపీ ఎన్నికల ఇన్‌చార్జి జి.రాజేష్‌నాయుడు, విద్యార్థి విభాగం మండల కన్వీనర్ ఎం.దిలీప్, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఎ సుబ్బారావు, ఎం.రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోదండ రామాలయం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

టి.నరసాపురం: బొర్రంపాలెం కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని దేవాలయ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కంభంపాటి జోగేశ్వరరావు అన్నారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ బీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో బొర్రంపాలెం కోదండ రామస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. కమిటీ చైర్మన్‌గా కంభంపాటి జోగేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా చంద్రు అనురాధ, కమిటీ సభ్యులుగా గుమ్మళ్ల వెంకటేశ్వరరావు, నిమ్మల రమాదేవి, ఆకురాతి శివ, పొట్లెళ్ల భాగ్యలక్ష్మి, మల్కిపురం శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కిడ్నీ సమస్యలను ప్రారంభంలోనే గుర్తించాలి

ద్వారకాతిరుమల: అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ద్వారకాతిరుమల విర్డ్ హాస్పటల్లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ కిడ్నీ సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే డయాలసిస్, కిడ్నీ మార్పిడిని నియంత్రించవచ్చునన్నారు. మూత్రపిండాల సమస్యలకు ప్రధానంగా మధుమేహం 40 శాతం, అధిక రక్తపోటు 30 శాతం కారణాలుగా ఉన్నాయని వీటిని నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. విర్డ్ హాస్పటల్లో ఉచితంగా ఆరోగ్యశ్రీలో పేషెంట్లకు డయాలసిస్ సేవలను అందిస్తున్నట్లు చైర్మన్ ఎస్వీ సుధాకరరావు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టీలు ఐవీఆర్ సుధాకర్‌రావు, వెంపరాల నారాయణమూర్తి, డాక్టర్లు ఎం.భవ్య చంద్, హమీద్ , బాలాజీ, సంతోష్ విహార, నాగేంద్ర, సింధు, డయాలసిస్ యూనిట్ మధు కిరణ్, జాన్, డాక్టర్ శరత్, డి రాణి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

జంగారెడ్డిగూడెం: గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. ఈఓ మానికల రాంబాబు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్‌గా గూడపాటి రాధాకృష్ణ, సభ్యులుగా చిన్ని మాధవి, నున్న లక్ష్మణరావు, కొండపల్లి వాసంతి, కేత శివలక్ష్మి, పెన్మెత్స కళ్యాణ్‌వర్మ, నడింపల్లి రమణ, ఉగ్గం సూరిబాబు, పోల్నాటి అనసూయ, నల్లూరి రవికుమారాచార్యులు ప్రమాణ స్వీకారంచేశారు. వేద పండితులు నూతన సభ్యులకు స్వామి వారి శేష వస్త్రాలతో వేద ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు వందనపు సాయిబాల పద్మ, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి శ్రీను, మానవత మూర్తి, బత్తిన చిన్న, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు అండగా ఉంటా



వేలేరుపాడులో చెక్కులు అందజేస్తున్న రాజ్యలక్ష్మి

వేలేరుపాడు: పోలవరం నిర్వాసితులకు అండగా ఉంటామని పోలవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన పట్టాల పంపిణీలో ఆమె ప్రసంగించారు. నిర్వాసితుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని భరోసా ఇచ్చారు. మండలంలోని రేపాక గొమ్ము 285 మంది గిరిజనేతర నిర్వాసితులకు తాడువాయిలో పునరావాస కాలనీల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. 1518 మందికి రూ.2,84,62,500 వైఎస్సార్ చేయూత చెక్కును రాజ్యలక్ష్మి అందజేశారు. అలాగే రూ.కోటి 20 లక్షల నిధులతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీపీ ఒట్ల లక్ష్మి దేవి, జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మీ, సర్పంచ్‌లు కట్టి ఉదయ్ కిరణ్, ఎంటీటీసీ కొమ్మరరాజు రాంబాబు, లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు కేసగాని వెంకటేశ్వరమ్మ, మేడవరపు నాగశ్రీ, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కేసగాని శ్రీనివాస్ గౌడ్, కామినేని వెంకటేశ్వరరావు, గుద్దేటి భాస్కర్, కొవ్వూరి సత్తిరాజు, ఎస్‌కె సౌకత్ హుస్సేన్ పాల్గొన్నారు.

కొత్తూరు గిరిజన నిర్వాసితుల వినతి

కుక్కునూరు: మర్రిపాడు ఆర్అండ్ఆర్ కాలనీలో నిర్మించిన ఇళ్లను కొత్తూరు నిర్వాసితులకు కేటాయించాలని కోరుతూ గురువారం సీపీఎం మండల కమిటీ సభ్యులు యర్నం సాయికిరణ్ ఆధ్వర్యంలో తెల్లం రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందించారు. నిర్వాసితుల ఇళ్లు ఎండకు ఎండి వానకు తడిచి పడిపోయే స్థితిలో ఉన్నాయని రాజ్యలక్ష్మికి వివరించారు. స్పందించిన ఆమె పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇలాక్కియతో ఫోన్లో మాట్లాడి నిర్వాసితులకు కొరకు నిర్మించిన ఇళ్లలో ఉండేందుకు అలాట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

పోలీసుల కవాతు

జంగారెడ్డిగూడెం రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేబడుతున్నట్లు జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్ తెలిపారు. మండలంలోని గురవాయిగూడెం, చక్రదేవరపల్లి గ్రామాల్లో గురువారం సీఐ రాజేష్ ఆధ్వర్యంలో పారామిలటరీ సిబ్బంది కవాతు నిర్వహించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించాలని సీఐ రాజేష్ కోరారు.

కేసు నమోదు

పోలవరం రూరల్: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలోని లేబర్‌క్యాంపు వద్ద ఇనుప సామగ్రి దొంగిలించిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ తెలిపారు. ప్రాజెక్టు లేబర్ క్యాంపు కార్యాలయం ఇనుప సామగ్రిని ఈ నెల 8వ తేదీన ట్రాక్టర్ అడుగుభాగంలో ఉంచి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. 300 కేజీల షట్టర్ ప్లేట్స్ దొంగిలించిన పాత పోలవరం గ్రామానికి చెందిన కారింగుల గంగరాజు, పెంట శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశామన్నారు.

కమిషనర్‌కు కార్మికుల శుభాకాంక్షలు

జంగారెడ్డిగూడెం: పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.నరేంద్ర కుమార్‌ను గురువారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఏలూరు జిల్లా అధ్యక్షుడు కె.విఘ్నేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగ కార్మికులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని కె.విఘ్నేష్ కమిషనర్‌కు తెలిపారు.

నేడు రాజవరంలో ఎమ్మెల్యే బాలరాజు పర్యటన

కొయ్యలగూడెం: ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శుక్రవారం రాజవరం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పర్యటిస్తారని గంగవరం వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ కంచర్ల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సచివాలయాలు, విలేజ్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభిస్తారని అనంతరం పోలవరం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తెల్లం రాజ్యలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పార్టీ శ్రేణులు హాజరు కావాల్సిందిగా కోరారు.

ఉచిత ప్రయాణం

జంగారెడ్డిగూడెం: ఈ నెల 18వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు, పరీక్ష అనంతరం తిరిగి ఇంటికి చేరేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు డిపో మేనేజర్ గంగాధర్ తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్ చూపించి, అన్ని పల్లెవెలుగు సర్వీసు బస్సులలో పరీక్షలకు వెళ్లి వచ్చుటకు ఉచితంగా ప్రయాణించవచ్చునని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

పరీక్షా సామగ్రి పంపిణీ

కొయ్యలగూడెం: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన శాతంతో ఉత్తీర్ణత సాధించాలని మానవతా మండల శాఖ పిలుపు ఇచ్చింది. గురువారం కొయ్యలగూడెం మానవతా మండల శాఖ ఆధ్వర్యంలో పరింపూడి బాలికల ఉన్నత పాఠశాల, కొయ్యలగూడెం బాయ్స్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు.

200 రోజులు ఉపాధి పనులు కల్పించాలి

పోలవరం రూరల్: ఉపాధి హామీ పనులు 200 రోజులపాటు కల్పించి రోజు కూలి రూ. 600 ఇవ్వాలని ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్), ఏజెన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోలవరంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు పోలవరం గ్రామంలోని ప్రధాన రోడ్డు మార్గంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు సవలం రాంబాబు, మిడియం రవిదొర తదితరులు పాల్గొన్నారు.

కోయిదాలో పర్యటించిన పీవో



గ్రామస్తులతో మాట్లాడుతున్న పీవో సూర్యతేజ

వేలేరుపాడు: ఐటీడీఏ పీవో సూర్యతేజ వేలేరుపాడు మండలంలో గురువారం పర్యటించారు. కొయిదా పంచాయతీ పరిధిలోని కాకిసనూర్ గ్రామాన్ని సందర్శించారు. పోలింగ్ స్టేషన్ 52ను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై సమస్యల గురించి ఆరా తీశారు. గ్రామస్తులు తమకు మంచినీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని పీవోను కోరారు. ఆర్‌డబ్ల్యూఎస్, ఎస్ఈడీసీ ఏపీ వారితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని పీవో హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ చెన్నారావు, ఎస్‌డీసీలు నాగేశ్వరరావు, శ్రీను కుమార్, ఎస్సై లక్ష్మీనారాయణ, డీవైఈవో, ఏఎంవో, పీఆర్ఎంసీ సిబ్బంది, ఎన్నికల అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.